# MR - 27

## SELF ASSESSMENT TERM 1 MODEL PAPER - 2024 - 2025

## ప్రథమ భాష - తెలుగు

తరగతి : 10 ] (గరిష్ఠ మార్కులు : 100) [ సమయం : 3.15 ని॥లు

సూచనలు :

1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 3.00 గంటల సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

### విభాగం - I

**అవగాహన - ప్రతిస్పందన : (32 మార్కులు)**

1) కింది పరిచిత పద్యాలలో ఒక దానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా

నీక వగచి వగచి నిర్భిన్నహృదయులై
విగతచక్షులైరి వినవె? వార
లరిగి యింక నైన నమ్ముదుసల్ల యు
దగ్ర శోకవహ్ని నార్పవయ్య !

ప్రశ్నలు :-

అ) కౌశికుని కోసం దుఃఖించినది ఎవరు?

ఆ) కవి పై పద్యంలో శోకాన్ని దేనితో పోల్చాడు?

ఇ) ధర్మవ్యాధుడు కౌశికుని ఎవరి వద్దకు వెళ్ళమని సలహా ఇచ్చాడు?

ఈ) పై పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

(లేదా)

భూమిలోన బుట్టు భూసారమెల్లను
తనువులోన బుట్టు తత్త్వమెల్ల
శ్రమములోన బుట్టు సర్వంబు తానేను
విశ్వదాభిరామ! వినురవేమ!

[ Turn Over

Scanned with CamSca

ప్రశ్నలు :-

ఉ) భూసారం దేని నుండి పుడుతుంది?

ఊ) దేని వలన అన్నీ సాధ్యమవుతాయి?

ఋ) ఈ పద్యం ఏ శతకం లోనిది?

ౠ) పై పద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారు చేయండి.

**2) కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** 8 మా

ఒక రోజున పాఠాలు చెప్పడం అయిపోయాక, యింకా చీకటి పడలేదు కదా! అని బొమ్మలు వెయ్యమన్నారు. నేను విమానం బొమ్మ, ఇల్లు బొమ్మ, కిరసనాయిలు బడ్డీదీపం బొమ్మా వేసాను. యుద్ధం రోజులు, తరచుగా ఆకాశంలో కాస్త కిందనించి విమానాలు ఎగురుతుండగా చూసినందువల్లనో ఏమో! అది వేసాను. మా ప్రయివేటు చెప్పే అరుగు ఎదురుగా రోడ్డుమీద కిరసనాయిలు వీధిదీపం వుంది. అప్పుడే ఒకాయన చిన్ననిచ్చెనతో వచ్చి బుడ్డి దీపంలో కిరసనాయిలు వేసి వెళ్ళడం చూసినందువల్ల మనసులో ఆ రూపం మెదిలి దానిబొమ్మ వేసాను. ఆ రోజుల్లో మావూళ్ళో పెద్దపెద్ద రోడ్లలో మాత్రమే కరెంటు దీపాలు ఉండేవి. మిగతా వీధులన్నిట్లో కిరసనాయిలు దీపాలే.

ప్రశ్నలు :-

అ) ఒకరోజు పాఠాలు చెప్పడం అయ్యాక రచయితను ఏం చెయ్యమన్నారు?

ఆ) రచయిత ఏయే బొమ్మలు వేశారు?

ఇ) ఆ రోజుల్లో కరెంటు దీపాలు ప్రధానంగా ఎక్కడ ఉండేవి?

ఈ) పై గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**3) రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలు ఏయే కాండలకు చెందినవో రాయండి.** 8 మా

అ) గుహుడు భరతుని ఆంతర్యం తెలియక యుద్ధసన్నద్ధుడయ్యాడు.

ఆ) ఎన్ని ఉన్నా సంతానం లేదన్న చింత దశరథుణ్ణి కుంగ దీసింది.

ఇ) శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకుంది.

ఈ) దండకారణ్యంలోని మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామ లక్ష్మణులు .

[ Contd... 3rd

Scanned with CamSca

4) కింది గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా

వాక్కు మానవునకు భగవంతుడు ప్రసాదించిన వరములలో సత్యుత్తమమైనది, మానవుని జంతువుల నుండి వేరుపరచు లక్షణములలో భాష ముఖ్యమైనది. ఆలోచించుటకు, ఆలోచనలనితరులకు దెలియజేయుటకు పరమసాధనము. మనుష్యుని ప్రాణశక్తియే భాషగా మారుచున్నది. కనుక అతిభాషణము ప్రాణవ్యయ హేతువు. మితభాషి సర్వవిధముల మేలుగాంచును. మితము, హితము, సత్యము, ప్రియమునైన భాషణము మానవునకు సర్వ భూషణములకంటె, విలువగల భూషణము. మితభాషికి లభించు గౌరవము అతిభాషికి లభించదు, "కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?" యను వేమన సూక్తి మీరు వినియే యుందురు. మితభాషణము సజ్జన లక్షణము. వదరుబోతు నెవ్వరు లక్ష్యపెట్టరు. తులువను, పలువనునెవ్వరు మన్నింపరు. కనుక మితభాషణము సర్వదా శ్రేయోదాయకము.

ప్రశ్నలు :-

అ) పై పేరాలో వేమన సూక్తి ఏది?

ఆ) మానవునికి అన్ని అలంకారాల కంటే విలువైన అలంకారం ఏది?

ఇ) సజ్జన లక్షణం ఏది?

ఈ) పై గద్యం ఆధారంగా ఏదైనా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

## విభాగం - II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మార్కులు)**

అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. $3 \times 4 = 12$

5) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

6) "కథ" ప్రక్రియను గురించి రాయండి.

7) "కైకేయి" పాత్ర స్వభావం రాయండి.

ఆ) కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. $3 \times 8 = 24$

8) "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశం మీ సొంతమాటలలో రాయండి.

(లేదా)

జలియన్ వాలాబాగ్ దురంతాన్ని సవివరంగా తెలపండి.

[Turn Over

Scanned with CamSca

9) సీతారామ కళ్యాణాన్ని రాయండి.

(లేదా)

సీతాపహరణం గురించి రాయండి.

10) కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా మెలగమని తెలుపుతూ మిత్రునికి లేఖ రాయండి.

(లేదా)

కౌశికుడు ధర్మవ్యాధుల వృత్తాంతాన్ని సంభాషణ రూపంలో రాయండి.

## విభాగం - III

**భాషాంశాలు : (32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** **9 × 2 = 18**

11) సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతులు. 2

(పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.)

12) తెలివి యొకింత లేని యెడ దృప్తుఁడనై కరిభంగి సర్వమున్... 2

(గురులఘువులు గుర్తించి గణ విభజన చేసి, పద్యం పేరు రాయండి.)

13) అ) వసంత కాలంలో <u>పికము</u> ఆనందంగా కూస్తుంది. 2

(గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి.)

ఆ) <u>వక్త</u> మాట్లాడుతున్నప్పుడు శ్రద్ధగా వినాలి.

(గీత గీసిన పదానికి అర్థం గుర్తించి, రాయండి.)

ఎ) ఉపన్యాసకుడు బి) సమర్థుడు సి) నటుడు డి) రచయిత

14) అ) వేసవి కాలంలో <u>ఉదకము</u> ఎక్కువగా తీసుకోవాలి. 2

(గీత గీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.)

ఆ) మకరికి చిక్కిన <u>కరి</u> శ్రీ హరిని వేడుకొంది.

(గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలు గుర్తించి, రాయండి.)

అ) కమఠం – కచ్ఛపం ఆ) మొసలి – మకరి

ఇ) ఏనుగు – గజము ఈ) మత్స్యము – మీనము

[ Contd... 5th

Scanned with CamScanner

15) అ) ఈ <u>చిత్తరువు</u> విచిత్రంగా ఉంది. 2

(గీతగీసిన పదానికి సరైన ప్రకృతి పదం రాయండి.)

ఆ) ఆటల పోటీలో గెలిచిన నా స్నేహితుడి <u>ముఖం</u>లో ఆనందం కనిపిస్తుంది.

(గీతగీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించి, రాయండి.)

అ) మోము ఆ) మేము ఇ) మోదము ఈ) ముదము

16) అ) <u>గురువు</u> పట్ల వినమ్రంగా ఉండాలి. 2

(గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి.)

ఆ) <u>ధర</u> మీద భూముల ధర పెరిగింది.

(గీతగీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించి, రాయండి.)

అ) భూమి, ధరణి ఆ) భూమి, వెల

ఇ) అవని, పుడమి ఈ) ఖరీదు, మూల్యం

17) అ) <u>నీహారము</u>ను కూడా లెక్కించక సైనికులు పహరా కాస్తున్నారు 2

(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)

ఆ) మా ఊరి ప్రక్కనే పెద్ద <u>నగము</u> ఉన్నది.

(గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించి, రాయండి.)

అ) వేగంగా పోవునది

ఆ) ప్రవాహము కలది

ఇ) గమనము లేనిది

ఈ) ఆయాసము కలిగించునది

18) చీకూచింతా లేని జీవితమే జీవితం 2

(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)

19) 'సానబెట్టు' – ఈ జాతీయాన్ని ఏ అర్థంలో / సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి. 2

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **14 x 1 = 14**

20) ఈ <u>ధర్మాత్ముడు</u> మనను చూడటానికి వచ్చాడు.(గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.) 1

21) అప్పుడు + అప్పుడు (సంధి పదాలను కలిపి రాయండి.) 1



Scanned with CamSca

22) మా <u>కుటుంబమంతా</u> విహారయాత్రకు వెళ్ళాము. 1
(గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించి, రాయండి.)

అ) ఉత్వ సంధి ఆ) శ్చుత్వ సంధి ఇ) విసర్గ సంధి ఈ) సవర్ణదీర్ఘ సంధి

23) ప్రజలు <u>సాహిత్యాభిరుచి</u> కలిగి ఉండాలి. 1
(గీతగీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.)

24) <u>సమయసందర్భాలు</u> ఎరిగి ప్రవర్తించాలి. 1
(గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించి, రాయండి.)

అ) ద్వితీయా తత్పురుష సమాసం ఆ) ద్విగు సమాసం
ఇ) ద్వంద్వ సమాసం ఈ) పంచమీ తత్పురుష సమాసం

25) ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె. 1
(ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి)

అ) ధర్మవ్యాధుండు కౌశికునితో నిట్లనినాడు.
ఆ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అనియున్నాడు.
ఇ) ధర్మవ్యాధుండు కౌశికునితో ఇట్లనియెను.
ఈ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అన్నాడు.

26) ఐన్‌స్టీన్‌కు ఈ ఉపాయం నచ్చింది. 1
(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)

27) కింది క్రియాపదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించి, రాయండి. 1

అ) చూసి ఆ) చూస్తే ఇ) చూస్తూ ఈ) చూడక

28) సుజాత రిక్షా ఎక్కింది. సుజాత సినిమాకు వెళ్ళింది. 1
(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)

29) ఎల్లమ్మ పండ్లను అమ్మింది. 1
(సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.)

అ) ఎల్లమ్మచే పండ్లు అమ్మబడ్డాయి.
ఆ) ఎల్లమ్మ పండ్లను అమ్ముతోంది.
ఇ) ఎల్లమ్మ పండ్లను అమ్ముచున్నది.
ఈ) ఎల్లమ్మ కూడా పండ్లను అమ్మాలని చూస్తోంది.

[ Contd... 7th

Scanned with CamSca

30) పిల్లలూ! మీరందరూ ఆడుకోవచ్చు. 1

(ఇది ఏ రకమైన సామాన్యవాక్యమో రాయండి.)

31) జీవని ఎన్ని చిత్రాలు గీసింది ? 1

(ఇది ఏ రకమైన సామాన్యవాక్యమో గుర్తించి, రాయండి.)

అ) ఆశీరర్థకం ఆ) నిషేధార్థకం

ఇ) నిశ్చయార్థకం ఈ) ప్రశ్నార్థకం

32) అందరూ బడికి వెళ్ళండి. 1

(ఇది ఏ రకమైన సామాన్యవాక్యమో రాయండి.)

33) అతడికి మంచి జరుగు గాక ! 1

(ఇది ఏ రకమైన సామాన్యవాక్యమో గుర్తించండి)

అ) ఆశ్చర్యార్థకం ఆ) నిషేధార్థకం

ఇ) ఆశీరర్థకం ఈ) అనుమత్యర్థకం

Scanned with CamSca